సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
గురువారం 20 మార్చి 2025 : పేజీలు 8

# నాకూ రక్షణ కల్పించండి!

## వివేకా హత్య కేసు నిందితుడు సునీల్ యాదవ్ వినతి

### ఏ-2 నిందితుడిగా ఉన్న సునీల్



**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్**

తనకు ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలంటూ మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో ఏ -2 నిందితుడు సునీల్ యాదవ్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని కలిసి బుధవారం వినతి పత్రం అందజేశారు. జిల్లా ఎస్పీని కలిసిన అనంతరం సునీల్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. తన కుటుంబం గురించి వక్రీకరిస్తూ హత్య సినీమా తీశారని, వెంటనే ఆ సినీమాను మిగతా 2పేజీలో

# జడ్పీ చైర్మన్ ఎన్నిక లాంఛనమే



**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

*గత తొమ్మిది నెలలుగా ఖాళీగా ఉన్న ఉమ్మడి కడప జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని భర్తీ చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 23న నోటిఫికేన్ జారీ చేసి.. 27న జడ్పీ ప్రత్యేక సమావేశం ద్వారా ఎన్నిక నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ ఎన్నిక ప్రస్తుతం వైసీపీ కి లాంఛనమే. ఇప్పటికే బ్రహ్మంగారిమఠం జడ్పీటీసీ సభ్యుడు ముత్యాల రామగోవింద్ రెడ్డి పేరును తమ చైర్మన్ అభ్యర్థిగా ఆ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ ప్రకటించారు. దీంతో ఆపార్టీలో మరో చర్చ లేకుండా పోయింది. అయితే తెలుగుదేశం పార్టీ కూడా జడ్పీ చైర్మన్ ఎన్నికపై ఆసక్తి చూపటం లేదు. సంఖ్యాబలంతో పాటు జడ్పీ పదవీ కాలం మరో ఏడాదికి మించి లేకపోవడంతో టీడీపీ దీనిపై ఫోకస్ పెట్ట లేదు.*

- 27న ప్రత్యేక సమావేశంలో ఎన్నిక
- వైసీపీ చైర్మన్ అభ్యర్థిగా రామగోవింద్‌రెడ్డి
- ఇప్పటికే ప్రకటించిన ఆ పార్టీ అధినేత వైయస్ జగన్
- ఎన్నిక బాధ్యతలు ఎంపీ అవినాష్‌కు అప్పగింత
- చైర్మన్ ఎన్నికపై అసక్తి చూపని టీడీపీ

2లో

# మామూలు ఇస్తున్నాం... అంతా మా ఇష్టమే..!




- ఎనీ టైం ఇచ్చట మద్యం అమ్మబడును..
- బద్వేల్ బ్రాందీ షాప్ నిర్వాహల కు ప్రత్యేక చట్టం.
- కోడి కూయక ముందే విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు.
- తెరమాటున జోరుగా మద్యం విక్రయాలు
- అనుమతులు లేకుండా మద్యం తాగిస్తున్న నిర్వాహకులు..
- ఏటీఎం లాగా మారిన మద్యం దుకాణాలు.
- బ్రాందీ షాపుల పర్యవేక్షణ పై పట్టించుకోని ఎక్సైంజ్ అధికారులు..



**బద్వేల్ మేజర్‌న్యూస్ :**

బద్వేల్ పట్టణంలోని బ్రాందీ షాప్ యజమానులు బార్ యజమానులు పోటా పోటీగా కోడి కూయక ముందే మద్యంను మందుబాబులకు విచ్చలవిడిగా బహిరంగంగా విక్రయిస్తున్న ఎక్సైజ్ అధికారులు మా మాముల మాకు ఇస్తే చాలు అంతా మీ ఇష్టమే అన్న ప్రత్యేక చట్టం ఏర్పాటు చేశారో ఏమో గాని పట్టణంలోని బ్రాందీ షాప్ యజమానులు బార్ యజమానులు జోరుగా మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్నారు. ఉన్నతాధికారులు ఆదేశానుసారం మద్యం షాప్ నిర్వాహకులు మద్యం విక్రయాలు తప్ప బ్రాందీ షాపులోనే ఎట్టి పరిస్థితిలో తాపేందుకు అనుమతి లేకున్న నిర్వహకులు మాత్రం బార్లను తలపించే విధంగా ఏర్పాటు చేసి షాప్ లోనే తాపించడం మిగతా 2పేజీలో

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

### ఖాజీపేట మండలం బి కొత్తపల్లిలో దారుణం



**ఖాజీపేట - మేజర్‌న్యూస్**

ఖాజీపేట మండలం బి కొత్త పల్లి గ్రామంలో అప్పుల బాధతో రైతు పురుగుల మందు మిగతా 2పేజీలో

# జ్యోతి క్షేత్రాన్ని పరిశీలించిన టిడిపి జిల్లా అధ్యక్షులు



వార్త 2పేజీలో

# ప్రభుత్వ బియ్యం వీఆర్వో, డీలర్ స్వాహా

8లో

# తాగునీటి కష్టాలు తీరేదెన్నడో?

8లో

సూర్య www.suryaa.com
KADAPA కడప జిల్లా
గురువారం 20 మార్చి 2025

# నాకూ రక్షణ కల్పించండి!

(మొదటి పేజీ తరువాయి)

నిలుపుదల చేయాలని, తనకు ప్రాణహాని వుందని రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీ ఇ.జి.అశోక్ కుమార్‌ను కలసి విజ్ఞప్తి చేసినట్లుచెప్పారు. హత్య సినీమాలో నా పైన, నా తల్లి పైన వారు కావాల్సిన విధంగా చిత్రీకరించుకున్నారని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఒక పార్టీ ప్రత్యక్షంగా చెప్పుకోలేనన్నారు. ఈ విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి ఆ సినీమాను ఆపి వేయాలని కోరామన్నారు. హత్య చేసింది నలుగురే అంటున్నారని, నలుగురే అయినప్పుడు అది నిజం అయినప్పుడు 8 మంది అని ఫేస్ బుక్, వాట్సాప్ లలో వ్రాసుకోవచ్చు కదా అన్నారు. హత్య చేసింది నలుగురే అనే విధంగా చేస్తే మేము సొసైటీలో ఎలా తిరగాలన్నారు. 39 నెలలు జైలులో వుండి బయటకు వచ్చి ఈ విధంగా నరకం అనుభవిస్తుంటే తమ మనోభావాలు దెబ్బ తీసే విధంగా తిరిగి హత్య సినిమా చిత్రీకరించడం సరికాదన్నారు వివేకా హత్యకు సంబంధించి నాకు తెలిసిన విషయాలు ఎస్పీకి తెలిపామన్నారు. ఎస్పీ రెఫర్ చేస్తామన్నారు. ప్రాణహాని వుందని రక్షణ కల్పించాలని కోరడంతో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. తనకు గన్ మెన్ సౌకర్యం లేదని, రెండు రోజుల క్రితం ఇంటి వద్ద పికెట్ ఏర్పాటు చేశారన్నారు. ఈ కేసుకు సంబందించి తాను చేస్తున్న లీగల్ ఫైట్ కొందరికి నచ్చడం లేదన్నారు. అందరి లాగా సైలెంట్ గా కూర్చోలేనని, నా లీగల్ ఫైట్ నేను చేసుకుంటున్నానని అది కొంతమంది వ్యక్తులకు నచ్చలేదన్నారు. ఆ వ్యక్తుల పేర్లు ఎస్పీకి తెలిపామన్నారు. కొందరు బయట వ్యక్తులు తనను ఇబ్బంది పెడుతున్నారన్నారు. వారి వల్ల తనకు ప్రాణహామీ వుందని, ఏమి జరిగినా వారే బాద్యులు అవుతారని ఎస్పీదృష్టికి తీసుకెళ్లామన్నారు. కొందరు వ్యక్తుల మాటలు వినలేదని జైలులో ఇబ్బందులు పడ్డానన్నారు. ఎవరు నీకు ఇబ్బందులు పెట్టింది అని విలేకరులు ప్రశ్నించగా ఈ ప్రభుత్వం లోని వారు కాదని అన్నారు. నాలుగు సంవత్సరాలు జైలులో వున్నప్పుడు నోరు విప్పలేదని అంటున్నారని, ఇప్పుడు నోరు విప్పడంతో కేసులో వున్న వారికి నచ్చడం లేదన్నారు. నేను బయటకు వచ్చి చెప్పడం సరికాదని అంటున్నారని, నేను కరెక్టే అని అనుకుంటున్నానన్నారు. మాలాంటి సామాన్య కుటుంబాలు పెద్ద కేసులో ఇరుకున్నప్పుడు మా ఫైట్ మేము చేసుకోవడం తప్పు లేదన్నారు. కేసు త్వరలో తెలుతుందన్నారు. విచారణ మొదలైందన్నారు. న్యాయస్థాన పరిధిలో దీన్ని హత్య అని, ఇంకొకటి, మీ దగ్గర డబ్బు వుండవచ్చు, రేపు వుంటుందో లేదో తెలియదని, నేను బ్రతికి వుంటానో లేదో తెలియదన్నారు. నా గురించి ఏమైనా వ్రాసుకోవచ్చు, నా తల్లి పై వ్రాయడం సరికాదని, అలాగే మేము చెపితే వారు ఎలా తిరుగుతారని సునీల్ యాదవ్ ప్రశ్నించారు. జైలులో బెదిరింపులు, బయట బెదిరిం పులకు సంబంధించిన వివరాలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లామని. రెండు రోజుల్లో చర్యలు తీసు కుంటామన్నారన్నారు. ఈ కేసులో అప్రూవర్ షేక్ దస్తగిరి గురించి నేను మాట్లాడలేను, ఆయన న్యాయస్థానం పరిధిలో వున్న వ్యక్తి అన్నారు. తాను న్యాయ పరిధిలో బిక్షతో బయటకు వచ్చిన వ్యక్తి అని వారి గురించి నేను ఏమి మాట్లాడలేనన్నారు. ఈ కేసులో నేను బయటకు రాలేక నేను, నా ఫ్యామిలీ చాలా ఇబ్బంది పడిందన్నారు. జిల్లా ఎస్పీ న్యాయం చేస్తారని నమ్మకంతో ఉన్నానని సునీల్ యాదవ్ చెప్పారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)



తాగి ఆత్మహత్య చేసుకున్నారు. కొత్త పల్లికి చెందిన పత్తి రామచంద్రారెడ్డి (42) తన సొంత పురంలోని ఆత్మ హత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. తనకు రెండున్నర ఎకరా పొలం ఉంది. మరో 5 ఎకరాలు లీజుకు తీసుకొని పంట సాగు చేస్తున్నాడు. గడిచిన మూడు సంవత్సరాలుగా పంట సాగులో ఎలాంటి లాభం లేకపోవడం.. చేసిన అప్పులకు వడ్డీలు పెరిగి రావడంతో.. మానసిక ఒత్తిడికి లోనై ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య పేరు శిరీషతోపాటు ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతుడి కుమార్తె పదవ తరగతి పరీక్షలు రాస్తోంది. తండ్రి మరణ వార్త తెలిసినా పరీక్షలు రాయడం అందరిని కదిలించింది. రైతు మరణ వార్తతో కొత్తపల్లి పరిసర గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఆధార్ క్యాంపులు ఏర్పాటు - ఎంపీడీవో జ్యోతి



**కమలాపురం, మేజర్‌న్యూస్:** కమలాపురం మండలంలోని సచివాలయంలో ఈనెల 3,4 వారాలలో నాలుగు రోజులు ఆధార్ కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జ్యోతి ఓ ప్రకటనలో తెలిపారు, మండలంలోని నేటపల్లి, ఎల్లారెడ్డిపల్లి, టి చరిపిరాళ్ల, జంబాపురం సచివాలయాల్లో 19వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ఉంటుందన్నారు. అలాగే కమలాపురం సచివాలయం 3,4, కోగటం, సంబటూరు సచివాలయాల్లో 25 నుంచి 28 తేదీ వరకు ఆధార్ కేంద్రాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.. కమలాపురం 8 గ్రామ సచివాలయంలో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జడ్పీ చైర్మన్ ఎన్నిక లాంఛనమే

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్ :** ఉమ్మడి కడప జిల్లా జడ్పీ చైర్మన్‌గా ఉన్న ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి రాజంపేట ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో చైర్మన్ పదవికి రాజీనామా అనివార్యమైంది. ఆ తర్వాత చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల కాకపోవడంతో వైస్ చైర్మన్‌గా ఉన్న ప్రొద్దుటూరు జడ్పీటీసీ జె.శారద తొమ్మిది నెలలుగా ఇన్చార్జి చైర్‌పర్సన్‌గా కొనసాగుతున్నారు. దీంతో ఖాళీగా ఉన్న జడ్పీ చైర్మన్ ఎన్నిక నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జడ్పీ చైర్మన్ ఎన్నికకు 23న నోటిఫికేషన్ జారీచేసి 27న ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీచేసింది. అదేరోజు ఎన్నికలు పూర్తయిన వెంటనే ఫలితాలను వెల్లడిస్తారు. కాగా, చైర్మన్ అభ్యర్థిగా వైసీపీ నుంచి బ్రహ్మంగారిమఠం జడ్పీటీసీ సభ్యుడు ముత్యాల రామగోవింద్ రెడ్డి పేరును ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ ఇప్పటికే ఖరారు చేశారు. ఈ మేరకు గత ఏడాది ఆగస్టులో తాడేపల్లి వైసీపీ పార్టీ ఆఫీస్‌లో వైఎస్ జగన్ జిల్లా ముఖ్య నేతలతో కలిసి జడ్పీటీసీలతో భేటీ అయ్యారు. ఈ సమావేశానికి ఒకరిద్దరు జడ్పీటీసీలు హాజరు కాలేదు. ఉమ్మడి జిల్లాలోని మొత్తం 50 జడ్పీటీసీ స్థానాలలో 48 మంది వైసీపీ వారే. అందులో అమర్‌నాథరెడ్డి చైర్మన్‌గా ఉంటూ రాజకీయ పరిణామాల నేపథ్యంలో జడ్పీటీసీకి, చైర్మన్ పదవు లకు రాజీనామా చేయగా పులివెందుల జడ్పీటీసీ సభ్యుడు మరణించడంతో రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. సార్వత్రిక ఎన్నికలకు ముందు వైసీపీ జడ్పీటీసీ సభ్యుల్లో ఒకరు బీజేపీలో, ఐదుగురు టీడీపీలో చేరారు. దీంతో ప్రస్తుతం వైసీపీ బలం 42గా ఉంది. అయితే చైర్మన్ పదవికి వైసీపీలో కొంత పోటీ నెలకొంది. ముగ్గురు జడ్పీటీసీలు ఈ పదవిని ఆశించారు. అదే క్రమంలో చాలా మంది జడ్పీటీసీలు టీడీపీలో చేరేందుకు ప్రయత్నిస్తున్నారన్న ప్రచారం సాగింది. దీంతో అధినేత జగన్ రంగంలోకి దిగి జడ్పీటీసీలతో నేరుగా సమావేశమై రామగోవింద్ రెడ్డిని చైర్మన్ అభ్యర్థిగా ప్రకటించారు. ఎన్నిక ఎప్పుడు జరిగినా ఎంపిక బాధ్యతను కడప పార్లమెంటు సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డికి జగన్ అప్పగించారు. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో రామగోవింద్ రెడ్డి ఎన్నికకు మార్గం సుగమం కానుంది.

### అసక్తి చూపని కూటమి నేతలు..

జడ్పీ చైర్మన్ ఎన్నికపై కూటమి పార్టీల నేతలు పెద్దగా అసక్తి చూపడం లేదు. ప్రస్తుతం జడ్పీటీసీలుగా కొనసాగుతున్న వారిలో టీడీపీలో క్రియాశీలకంగా ఉండే వారు ఎవరు లేరు. దీంతో ప్రస్తుత చైర్మన్ ఎన్నిక గురించి టీడీపీ ఏమాత్రం ఆలోచించడం లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే టీడీపీ సీనియర్ నేత పేరు తెరపైకి వచ్చింది. దీంతో జడ్పీ రాజకీయ రసవత్తరంగా మారే అవకాశం ఉందని అందరూ భావించారు. ఆమేరకు జడ్పీటీసీలు కూడా టీడీపీలో చేరేందుకు ప్రయత్నించారు. కానీ టీడీపీ సీనియర్ నేత జడ్పీ చైర్మన్ పదవిపై పెద్దగా ఆసక్తి చూపలేదు. దానికి తోడు చైర్మన్‌గా ఎన్నికైనా గడువు మరో ఏడాది మాత్రమే. ఆమాత్రానికే పెద్ద ఎత్తున ఖర్చు చేసి జడ్పీటీసీలను తమవైపు తిప్పుకుని చైర్మన్‌గా ఎన్నికకావడం అవసరం లేదని టీడీపీ ముఖ్యనేతలు స్పష్టం చేస్తున్నారు. దీంతో జడ్పీ వ్యవహారంపై టీడీపీ పెద్దగా ఫోకస్ చేయలేదనే చెప్పాలి. ఈ క్రమంలో ఈనెల 27న జరిగే చైర్మన్ ఎన్నిక వైసీపీకి లాంఛనమేనని చెప్పాలి.

# మామూలు ఇస్తున్నాం.. అంతా మా ఇష్టమే..!

(మొదటి పేజీ తరువాయి)

పరిపాటిగా మారింది ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎక్సేంజ్ అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయో ఏమోగానీ తెల్లవారుజాము నుంచే తెరచాటన బ్రాందీ షాపులలోనే మద్యాన్ని సేవిస్తూ ఉండడం విశేషం. పట్టణంలో బ్రాందీ షాప్ నిర్వాహకులు బార్ యజమానులు పోటాపోటీగా తెల్లవారుజామునే కాకుండా అదేవిధంగారాత్రి 11 గంటల సమయంలో కూడా మద్యాన్నిజోరుగా విక్రయిస్తున్నారు. షాప్ నిర్వాహకులు షాపుల పక్కనే మద్యం నిల్వచేసుకునేందుకు అంటూ ప్రత్యేకంగా ఒక రూములు ఏర్పాటు చేసుకొని వాటిలో మందు బాబులకు కావలసిన తినుబండారాలతో పాటు బార్ లను తలపించే విధంగా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడంతో భార్ యజమానులకు వ్యాపారం జరగగా నష్టాల పాలన పడుతాము అనే తీవ్ర ఆందోళనకు గురై బ్రాందీ షాపులు దిటుగా వారు కూడా తెల్లవారుజాము నుంచి మద్యం విక్రయిస్తున్నారు. మరి కొన్ని మద్యం దుకాణాలలో షాపు ఆరు బయటనై బహిరంగంగా మందుబాబులు కోసం తాగేందుకు నిర్వాహకులు ఏర్పాటు చేయడంతో బహిరంగంగానే మద్యం తాగుతు ఉండడంతో తాగిన మైకంలో ఏవైనా ఘర్షణ జరుగుతాయేమోఆ ని ఆ మార్గాన ప్రయాణించే వారు తీవ్ర ఆందోళన గురవుతున్నారు.ఇంత జరుగుతున్న ఎక్సైంజ్ అధికారులకి నెల నెల షాప్ యజమానులు భారీగా మడుపులు చెల్లిస్తున్నారో ఏమో గాని సమయపాలనను పాటించకుండా ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా ఏటీ ఎంలాగా మద్యంను విక్రయిస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉండడం వల్ల పలువురు విమర్శిస్తున్నారు .ఏ సమయంలోనైన మద్యం కావాలన్నా బద్వేల్ పట్టణంలో మద్యం దొరకడం విశేషం. అంతేకాకుండా పట్టణంలోని బ్రాందీ షాప్ సమీపంలో నిర్వహిస్తున్న హెూటల్లు కూల్ డ్రింక్ షాపులలో విచ్చలవిడిగా మద్యంను సేవిస్తూ వారికి అవసరమైతే మద్యాన్ని విక్రయిస్తున్న విషయాలు ఎక్సైంజ్ అధికారులకు తెలియదా అని పలువురు ఆరోపిస్తున్నారు. మద్యం నిర్వాహకులు తెల్లవారకముందే అమ్మకాలు చేపట్టడం వల్ల మద్యం దుకాణాల ముందు మందుబాబులు బారులు తీస్తున్నారు. తెల్లవారక ముందే బహిరంగంగానే మద్యం విక్రయిస్తున్న విషయాలు అధికారులకు తెలియదా అని ఆ రహదారిన వెళ్లే ప్రజలు ఇంతటి దారుణమా అని బద్వేల్ పట్టణంలోనే మద్యం షాపులను సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకుని అధికారులు లేరా అని పలువురు విమర్శిస్తున్నారు. అదేవిధంగా బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని పోరుమామిళ్ల కలసపాడు అట్లూరు బి కోడూరు కాశినాయన మండలాలలోని మద్యం దుకాణదారులు విచ్చలవిడిగా ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కిమద్యం దుకాణాలందరూ సమయపాలన పాటించకుండా విక్రయిస్తుండడంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో ప్రజలు మద్యం కొనుగోలు చేసి బెల్ట్ షాపుల నిర్వహిస్తున్నారు. బద్వేల్ నియోజకవర్గ పరిధిలో ఎక్సైంజ్ అధికారులు ఉన్నారా లేరా అని మద్యం షాప్ యజమానులు వారిచ్చే ముడుపులకు ఆశపడి తనిఖీలు చేయకుండా ఆఫీసులకే పరిమితమయ్యారని పలువురు విమర్శిస్తున్నారు. తెల్లవారుజాము నుంచి మద్యం షాపు యజమానులుమద్యం అమ్ముతున్న దృశ్యాలను చిత్రీకరించి సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్న అధికారులకు ఏ మాత్రం సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నారు. సోషల్ మీడియాలో వస్తే మాకేంటి పత్రికలో కథనాలు రాసిన మాకు ఎలాంటి ఇబ్బంది లేదన్నట్టు ఒక బ్రాందీ షాప్ నిర్వాహకుడు బహిరంగంగానే విలేకరులతో అంటూ అవహేళనగా మాట్లాడుతున్నారు.

నెల నెల మామూలు తీసుకోవడం లేదా అవన్నీ ఏవిధంగా వస్తాయి ప్రభుత్వం నిబంధనలు పాటిస్తే లక్షల రూపాయలు వేచించి షాపును దక్కించుకున్నది ప్రజాసేవ చేసుకునేందుకు రాలేదని అక్రమంగా మద్యమాన్ని అమ్మకాలు చేపట్టి సంపాదించుకునేందుకు వ్యాపారంలో దిగామని పలువురు మద్యం దుకాణదారులు బహిరంగంగానే చెప్పడం కొసమెరుపు.మధ్య%శీ% అమ్మకాలు తో పాటు షాపు లలో మద్యం తాపిస్తున్న అధికారులుఅధికార పార్టీ నాయకుల ఆదేశాలు పాటిస్తూ ఉన్నారో ఏమో గాని ఎక్సైంజ్ అధికారులు కనీసం బ్రాందీ షాపుల నిర్వహణ పై కన్నెత్తి చూసిన పాపాన పోలేదు అని బహిరంగంగానే పలువురువిమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమయపాలన పాటించ కుండ మద్యం విక్రయించేనిర్వహకు లపై తనిఖీలు చేసి వారిపై చర్యలు తీసుకోవాలని పలువురుకోరుకుంటు న్నారు.సమయపాలన పాటించని మద్యం నిర్వహ కుల పై అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకుంటారొ వేచి చూద్దాం..

# జ్యోతి క్షేత్రాన్ని పరిశీలించిన టిడిపి జిల్లా అధ్యక్షులు

(మొదటి పేజీ తరువాయి)

**కాశినాయన మేజర్ న్యూస్ :** అవధూత కాశినాయన మండలం జ్యోతి క్షేత్రంలో ఇటీవల ఫారెస్ట్ అధికారులు పలు కట్టడాలను కూల్చివేయడం దానిని ప్రతిపక్ష, పాలక నాయకుల పర్యటనలో కాశిరెడ్డి నాయన అంశం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈరోజు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి జ్యోతి క్షేత్రంలోని కాశిరెడ్డి నాయన ఆలయాలను సందర్శించి పర్యటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాలతో జ్యోతి క్షేత్రంలోని కాశీనాయన ఆలయాలలో టైగర్ జోన్ ఫారెస్ట్ ప్రాంతం కనుక అధికారులు కూల్చివేశారని దీనిని కూటమి ప్రభుత్వం పరిశీలించి భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా ఆలయాలని పరిరక్షించుకునేందుకు చర్యలు చేపట్టింది.అందులో భాగంగా విద్యాశాఖ మంత్రి లోకేష్ కేంద్ర ప్రభుత్వము, అటవీ శాఖ అధికారులతో చర్చించి సొంత నిధులతో కట్టడాలను పునర్మించి ఇస్తానని మాట ఇవ్వడమే కాకుండా ఫారెస్ట్ ప్రాంతంలోని టైగర్ జోనుకు సంబంధించిన ఈ ప్రాంతంలో కాశిరెడ్డి నాయన ఆలయానికి సంబంధించి 12 ఎకరాలను జ్యోతి క్షేత్రానికి కేటాయించే విధంగా జీవో తొందర్లో వెలువడిన ఉందని భక్తులకు శుభవార్త తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చెరుకూరి రవి కుమార్ నాయుడు, బిజెపి కడప పార్లమెంట్ సభ్యులు బొమ్మన సుబ్బరాయుడు, బీజేపీ జిల్లా అధ్యక్షులు వెంకట సుబ్బారెడ్డి, బీజేపీ మాజీ అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి, పామురి బాలిరెడ్డి కల్లూరి దుగ్గిరెడ్డి, ప్రహల్లాద రెడ్డి, రోశి రెడ్డి, ఏనుమల సుధాకర్, గోడి రమణారెడ్డి నరసింహారెడ్డి రాంబాబు కప్పాల, శ్రీనాథ్ రెడ్డి, బొమ్మన విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు గుండె సంబంధిత వైద్య నిపుణుడు రాక

### డాక్టర్ భాషా



**వేంపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ కార్డియాలజిస్ట్ వైద్యులు డాక్టర్ ఎన్. శ్రావణ్ కుమార్ రెడ్డి గురువారం వేంపల్లికి రానున్నట్లు డాక్టర్ బాషా తెలిపారు. కడప నగరంలోని వేదాంత హాస్పిటల్‌కి చెందిన ప్రముఖ వైద్య నిపులు గుండె సంబంధిత వ్యాధులపై భాషా హాస్పిటల్ నందు వైద్య సేవలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. దీంతోపాటు ఈసీజీ 2డి ఈకో సేవలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ భాషా విజ్ఞప్తి చేశారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు డాక్టర్ అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు. మరింత సమాచారం కోసం స్థానిక భాషా హాస్పిటల్స్ సిబ్బందిని సంప్రదించాలని కోరారు

## కుట్టుమిషన్ శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోండి



**చాపాడు మేజర్‌న్యూస్:** బిసి, కాపు, ఈబిసి, కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ కార్పొరేషన్లకు సంబంధించిన మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కొరకు ఈ నెల 22వ తేదీ లోపల ఏపిఓబియంయంఎస్ ద్వారా మీ దగ్గర లోని సచివాలయంలో గాని లేదా ఆన్లైన్ ద్వారా కాని దరఖాస్తు చేసు కోవచ్చని ఎంపీడివో వీర కిషోర్ పత్రిక ప్రకటనలో తెలిపారు.ఎంపికైన లబ్దిదా రులకు శిక్షణ ఉంటుందని శిక్షణలో 75శాతం హాజరు కలిగిన వారికి ఉచ్చిత కుట్టుమిషన్‌తో పాటు సర్టిఫికెట్ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ శిక్షణకు 18-50సంవత్సరముల వయస్సు కలిగి ఉండి తెల్లరేషన్ కార్డు, ఆదాయ మరియు కుల ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు కలిగిన మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కుటుంబంలో ఒకరు మాత్రమే హార్హులని అన్నారు.

## ఎంపిడివో కార్యాలయంలో ఆదరణ-3 పథకంపై అవగాహన



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** బీసీ సామాజిక వర్గాల్లోని వివిధ సాంప్రదాయక కుల్ృవత్తులకు సంబంధించిన ప్రజలు మరియు ఆయా కులాలకు సంబంధించిన నాయకులు, ప్రజాప్రతినిధులతో యర్రగుంట్ల ఎంపీడీఓ కార్యాలయంలో ఆదరణ-3 పథకంపై ఎంపీడీఓ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులాలకు చెందిన సాంప్రదాయ వృత్తులు నిర్వహిస్తున్న కుటుంబాల వారి ఆదాయ వనరులను పెంచేందుకు, జీవనోపాధి కల్పించేందుకు వారికి అవసరమైన పరికరాలు అందించేందుకు వారితో చర్చించి వారి అభిప్రాయాలను బీసీ సంక్షేమశాఖ అధికారులకు తెలియచేయడం జరుగుతుందన్నారు. ఆయా వృత్తులకు సంబంధించిన ప్రతినిధులు వృత్తులలో రాణించేందుకు అవసరమైన పరికరాలు, ఆధునిక యంత్రాల గురించి సమావేశంలో తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బీసీ సామాజిక వర్గానికి చెందిన ఆయా వృత్తులకు సంబంధించిన ప్రతినిధులు, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆదరణ పథకం -3 పైన అవగాహన

**చాపాడు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బీసీ కులముల చేతివృత్తులు/ కుల వృత్తులైనటువంటి నాయి బ్రాహ్మణ, వడ్డెర, రజక, మత్స్యకార, చేనేత, స్వర్ణ కారు, వడ్రంగి పని చేసేవారు, పాల వ్యాపారులు, కల్లు గీత కార్మికులు, కుమ్మర, వాల్మీకి బోయ, మేదర వృత్తుల వారు, కృష్ణ బలిజ, పూసల వారు, నగర ఉప్పర, శిల్పి పనివారు, కరెంటు పని చేసేవారు, ప్లంబింగ్ మొదలకు బీసీ కులములకు చెందిన కులవృత్తులు / చేతివృత్తులకు చెందిన వారు ఎవరైనా ఉన్నా 20వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు చాపాడు మండల అధికారి కార్యాలయ ఆవరణంలో గల సభా భవనంలో జరిగే ఆదరణ -3 పథకం యొక్క సలహాలు సూచనల సమావేశమునకు కుల వృత్తుల వారు, వృత్తుల సంఘ నాయకులు తప్పక హాజరుకావాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీర కిషోర్ తెలిపారు.

# వై.వి.యూ. దూరవిద్య కోర్సుల ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

### అందుబాటులోకి నాలుగేళ్ల ఫైన్ ఆర్ట్స్ డిగ్రీ.. పలు డిప్లమో సర్టిఫికెట్ కోర్సులు

### దూర విద్యా సంచాలకులు ఆచార్య కృష్ణారెడ్డి వెల్లడి



**వై.వి.యు. పెండ్లిమర్రి మేజర్‌న్యూస్:** యోగి వేమన యూనివర్సిటీ సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ (సీడీవోఈ) ద్వారా పలు కోర్సుల్లో ప్రవేశాలకు ఈనెల 30 తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని డైరెక్టర్ ప్రొఫెసర్ కె. కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్ రఘునాథరెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. పద్మ తో కలిసి మాట్లాడుతూ యోగి వేమన విశ్వవిద్యాలయం గుర్తింపునిచ్చిన అధ్యయన కేంద్రాల్లో ఎంఏ ఎకనామిక్స్, ఇంగ్లీష్, హిస్టరీ, జర్నలిజం, పొలిటికల్ సైన్స్, సైకాలజీ, తెలుగు, ఎం కామ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. బ్యాచిలర్ డిగ్రీలో ఎకనామిక్స్ చదివిన వారికి మాత్రమే ఎంఏ ఎకనామిక్స్ లో ప్రవేశాలు ఉంటాయని అలానే బీకాం, బి. బి.ఎ,. బి.బి.ఎం. డిగ్రీ చేసిన వారు మాత్రమే ఎంకామ్‌లో ప్రవేశాలకు అర్హులన్నారు. మిగిలిన అన్ని కోర్సులకు ఏదేని డిగ్రీ పాసైతె చాలన్నారు. ఈ ఏడాది నూతనంగా బ్యాచిలర్ ఆఫ్ ఫైనార్ట్స్ ( బీఎఫ్ ఏ ఆనర్స్) మ్యూజిక్ నాలుగేళ్ల డిగ్రీ కోర్సును ప్రారంభించామన్నారు. ఈ కోర్సులో ప్రవేశానికి ఇంటర్మీడియట్, సమాన అర్హత గల వారు ప్రవేశానికి అర్హులన్నారు. అలానే సర్టిఫికెట్ అండ్ డిప్లమా కోర్సులలో సైకాలజీ- కౌన్సిలింగ్ అండ్ గైడెన్స్, లాజిస్టిక్ అండ్ సప్లై చైన్ మేనేజ్మెంట్, ట్రావెల్ అండ్ టూరిజం మేనేజ్మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్ అండ్ మిషన్ లెర్నింగ్, బిగ్ డేటాఅనాలసిస్ కోర్సులలో ప్రవేశాలు కల్పిస్తున్నామన్నారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారు ఈ కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చు అని తెలిపారు. ఈ కోర్సులన్నీ డిస్టెన్స్ , ఆన్లైన్ లర్నింగ్ విధానంలో ఉంటాయన్నారు. వివరాలకు https://code.yvu.edu.in ను సంప్రదించాలని సూచించారు...

## చదిపిరాళ్ల గ్రామపంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర

### సర్పంచ్ నాగరత్నమ్మ



**కమలాపురం మేజర్‌న్యూస్ :** స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా కమలాపురం మండలము చదిపిరాళ్ల గ్రామంలో బుధవారం పరిశుద్ధ పనులు చేపట్టారు ఈవోపిఆర్‌డి, యల్. కేజియా, ఎంపీడీఓ యస్. జ్యోతి పంచా యతీ సెక్రెటరీ పెంచలయ్య సర్పంచ్ నాగరత్నమ్మ ఆధ్వర్యంలో గ్రామంలో అపరిశుభ్ర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛభారత్ స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఇందులో అందరూ పాల్గొనాలన్నారు అందరి సహకారంతోనే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందన్నారు ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో శుభ్రం చేసిన చెత్తను ఎక్కడపడితే అక్కడ పారేకూడదని ఒకచోట ఆ చెత్తను వేస్తే ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉండమన్నారు చెత్త వేసేందుకు పంచాయతీలో 30 చెత్త కుండీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు చెత్త ఎక్కడపడితే అక్కడ వేయకుండా కుండీలలోనే వేయాలని సూచించారు. చెత్త ఎక్కడబడితే అక్కడ వేయడం వలన పారిశుధ్యంలో పెంచి దోమలు వృద్ధి చెంది రోగాలు వ్యాప్తి చెందుతాయని దానివలన ప్రాణాంతకం కూడా ఏర్పడవచ్చు అని కావున ప్రతి ఒక్కరూ వారి పరిధిలోని చుట్టుపక్కల ప్రాంతాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఎలాంటి రోగాలు రావని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వల్లూరులో - ఆధార్ స్పెషల్ క్యాంపు

### పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రత్యేక ఆధార్ శిబిరాలలో భాగంగా మండల పరిధిలోని వల్లూరు గ్రామ సచివాలయం నందు ఆధార్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు వల్లూరు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు, ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ బుధవారం ఈనెల 27వ తేదీ వరకు వల్లూరు మండల పరిధిలోని వల్లూరు గ్రామ సచివాలయంలో ప్రత్యేక ఆధార్ శిబిరన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు, ఆధార్ కార్డులో తప్పులు సవరించుకునేందుకు వల్లూరు పంచాయతీలోని ప్రజలు సచివాలయంలో సంప్రదించాలన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు..

## పగడ్బందీగా పది పరీక్షలు

**చెన్నూరు మేజర్‌న్యూస్:** మండలంలోని రెండు పరీక్ష కంద్రాల్లో జరుగుతున్న పది తరగతి పరీక్షలు ఎటువంటి ఇబ్బంది లేకుండా పకడ్బందీగా జరిగాయి.మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల,బాలికల ఉన్నత పాఠశాల రెండు పరీక్ష కేంద్రాలలో పది పరీక్షలు రాసే విద్యార్థులు మొత్తం 312 మంది విద్యార్థులు ఉండగా 311 మంది హిందీ పరీక్షకు హాజరయినట్లు ఎంఈఓ-2 సునీత తెలిపారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులకు త్రాగు నీటి, వైద్య సదుపాయాలతో పాటు అన్ని సౌకర్యాలను అధికారులు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.పరీక్ష కేంద్రాలను ఎంఈఓ సునీతతో పాటు తహసీల్దార్ సరస్వతి పర్యవేక్షించారు.పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ పురుషోత్తం రాజు తన సిబ్బందితో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఎటిఎం దొంగలు అరెస్టు

### సెభాష్ యర్రగుంట్ల పోలీస్..కొనియాడుతున్న ప్రజలు.



**యర్రగుంట్ల( క్రైమ్) మేజర్ న్యూస్ :**

యర్రగుంట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ బాబు విలేకరుల సమావేశం నిర్వహించారు. స్థానిక వేంపల్లి రోడ్‌లో వున్న ఎటిఎం ను దొంగతనానికి పాల్పడ్డ కొత్తమాస్ సుదీకర్, అభిషేక్ ఎటిఎంలో డబ్బులు లోడ్ చేసే వ్యక్తులే దొంగ తనానికి పాల్పడ్డారని, సిఐ నరేష్ బాబు తెలిపిన వివరాల మేరకు ఈ నెల 17 న మిట్ట మధ్యాహన్నం 1:30 సమయం లో సెక్యూర్ వాల్యూ కంపెనీ ద్వారా డబ్బులు లోడ్ చేసే కొత్తమాస్ సుదీకర్ తండ్రి రత్నాకర్ తొండలదీన్నే గ్రామం,గాలిపోతుల అభిశేఖం తండ్రి నరసింహ వీరు వకె ఊరుకు సంబందించిన వారు వీరు ఇరువురు చెడు వ్యాసనాలకి లోబడి దాదాపు ముప్పై లక్షలవరకు బ్యాంకు డబ్బును వాడుకొవడం జరిగింది సదరు డబ్బును బ్యాంకు యాజమాన్యం తెలియడంతో రికవరి క్రింద కంతుల రూపంలో రికవరీ జరుగుతుందని, వీరు పేకాట, బెట్టింగ్ లాంటి చెడు వ్యాసనాలకు అలవాటుపడి లక్షలల్లో అప్పులు చేసి అప్పు కట్టడానికి వీలు లేక పనిచేసిన ఎటిఎం నే టార్గెట్ చేసిన ముద్దాయిలు,గ్యాస్ కట్టర్, టాటా విష్ట కారులో వచ్చి మధ్యాహ్ణం సమయంలో ఎటిఎం పై కట్ చేసి విఫల ప్రయత్నం చేసి డోర్ ఓపెన్ కాక పోవడం తో దొంగ లు పరార్ అయ్యారని బ్యాంకు వారు కంప్లైంట్ ఇవ్వడం తో పోలీస్ లు అతి తక్కువ సమయం లో నే దొంగలను పట్టుకుని కోర్టుకి అప్పగిస్తున్నట్లు సీఐ నరేష్ బాబు తెలిపారు.పిల్లలు ఇలాంటి చెడు వ్యాసనాలకు అలవాటు పడకుండా తల్లి తండ్రులు జాగ్రత్త పడాలని తెలిపారు.తక్కువ టైం లోని ముద్దాయిలని పట్టుకోవడం పట్ల జమ్మలమడుగు వెంకటేశ్వరావు యర్రగుంట్ల పోలీసులని అభినందించారు.

# పులివెందుల మున్సిపాలిటీలో వైసీపీకి బిగ్ షాక్




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీలోని రాజారెడ్డి కాలానికి సంబంధించిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు లిపులివెందుల మున్సిపాలిటీ టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) లి సమక్షంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.టీడీపీ కుటమితోనే భవిష్యత్ సాధ్యమని పార్టీలో చేరిన వారు తెలపడం జరిగింది. పార్టీలో చేరికల అనంతరం బిటెక్ రవి మాట్లాడుతూ మీకు ఎప్పుడు అందుబాటులో ఉంటాము, సమస్య లను పరిష్కారం చేస్తం, ఇది ప్రజా ప్రభుత్వం ప్రజల కోసమే పనిచేస్తుంది, ఎప్పుడు ఎ అవసరం వచ్చినా అందుబాటులో ఉంటా పార్టీ లో చేరిన వారికి హామీ బిటెక్ రవి హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందిస్తున్న అదనపు సాయాన్ని సద్వినియోగం చేసుకోండి

## హౌసింగ్ ఏ.ఈ. మినీల్

**చెన్నూరు మేజర్‌న్యూస్ :** గృహ నిర్మాణ శాఖ 2019 నుంచి 24 సంవత్సరం లోపు ప్రభుత్వ గృహం మంజూరై ఇప్పటికీ పూర్తి చేసుకోకుండా పునాది నుంచి స్లాబ్ వరకు వివిధ దశలలో ఉన్న లబ్ధిదారులకు వారి గృహలను పూర్తి చేసుకునేందుకు ప్రభుత్వం అందిస్తున్న అదనపు ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని హౌసింగ్ ఏఈ మినీల్ అన్నారు.బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గృహ నిర్మాణదారులకు ఇళ్లకు బీసీ,ఎస్సీ లబ్ధిదారులకు 50,000 రూపాయలు,ఎస్టీ లబ్ధిదారులకు రూ.75000 రూపాయలు ప్రభుత్వము అదనంగా మంజూరు చేస్తుందని ఆ డబ్బులను నాలుగు విడతలుగా లబ్ధిదారుడికి చేరేలాగా చేస్తుందని ఆ మొత్తాన్ని వినియోగించుకొని తదుపరి నిర్మాణాన్ని పూర్తి చేసుకో వాలన్నారు.మండలంలో బీసీ లబ్ధిదారులు 18,ఎస్సీ లబ్ధిదారులు 31 మంది మొత్తం 49 మంది లబ్ధిదారులు ఉన్నట్లు తెలిపారు.అలాగే కనపర్తి లేఔట్ లో 672 గృహలు ఉన్నాయని వాటిలో ఆప్షన్ 3 కింద కాంట్రాక్టర్ ద్వారా నిర్మిస్తున్నారన్నారు.గృహాలను గత ఎన్నికల సమయం నుంచి రకరకాల కారణాల ద్వారా నెమ్మదిగా పనులు జరుగుతూ వచ్చాయని 672 గృహములలో ఇప్పటి వరకు 327 ప్లాట్లకు స్లాబులు,200 ప్లాట్లకు గోడలు,144 ప్లాట్లు పునాదుల దశల వరకు పూర్తి చేయడం జరిగిందన్నారు.పునాదులు,గోడల స్థాయిలో ఉన్నటువంటి 344 గృహములను 2 దఫాలుగా విభజించి 35,000 రూపాయలు స్వయం సహాయక సంఘాలు ద్వారా చెల్లించిన లబ్ధిదా రులను ఒక విభాగముగా,చెల్లించని వారిని రెండవ విభాగముగా విభజన చేసి గృహములను అనుకున్న సమయములోపు పూర్తి చేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం వారు 2025 మార్చి నుంచి 2026 మార్చి వరకు ఇల్లు నిర్మాణానికి గడువు పెంచడం జరిగిందని హెూలీ,రంజాన్ పండుగల సందర్భంగా అక్కడ పనిచేస్తున్నటువంటి కార్మికులు ఊరికి వెళ్లారని తిరిగి ఏప్రిల్ మొదటి వారంలో కార్మికులు లేఔట్ కు రావడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం గృహానికి కేటాయించినటువంటి 1.80 లక్షలలో 1.50 లక్షలు మాత్రమే కాంట్రాక్టర్ కు జమ అవుతుందని మిగిలిన 30 వేల రూపాయలు ఉపాధి పథకం ద్వారా మరియు ఐ హెచ్ హెచ్ ఎల్(మరుగుదొడ్డి)కి సంబంధించిన నగదు లబ్ధిదారుల ఖాతాలోనే జమ అవుతుందని ఆ నగదును వసూలు చేయడంలో కాస్త ఇబ్బందులు జరుగుతున్నాయని ఆ నగదును లబ్ధిదారులు స్వచ్ఛందంగా మాకు అప్పగించాలని కోరుతున్నామని అలా అప్పగించినట్లయితే అనుకున్న సమయం కంటే ముందుగా వారి ఇల్లు నిర్మించడం జరుగుతుందని తెలియజేస్తున్నామన్నారు. ద్వారా అదనంగా లబ్ధిదారుల వాట రూ.35000 కట్టిన ప్రతి ఒక్క లబ్ధిదారు యొక్క ఇల్లు ఏ ఒక్కరు నష్టపోకుండా వారి ఇళ్లను వారికి కాంట్రాక్టర్ ద్వారా నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు.స్వయం సహాయక సంఘాలు కనపర్తి లేఔట్ నందు నిర్మాణాల పట్ల ఎవరు అధైర్య పడవద్దని నిర్మాణానికి కావలసిన ఇసుక, ఇటుకలు,స్టీల్,సిమెంట్ కనపర్తి లేఔట్ నందు కాంట్రాక్టర్ వద్ద ఉందని ఏప్రిల్ రెండవ వారంలో లేఔట్ నందు పనులు తిరిగి మొదలవడం జరుగుతుందన్నారు.

# భోజనం ప్యాకెట్లు పంపిణీ

## బిషప్ సంతోష్ విజయ్ కుమార్



జమ్మలమడుగు మేజర్ న్యూస్:ఆంగ్లికన్ ఎపిస్కోపల్ చర్చ్ బిషప్ సంతోష్ విజయ్ కుమార్ (ఆంగ్లికన్ యూనియన్) ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం పట్టణంలోని నిరాశ్రయులు కు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.బిషప్ సంతోష్ మాట్లాడుతూ యేసు క్రీస్తు ప్రభువు వారు చెప్పబడిన మాటలు నేను ఆకలిగొంటిని మీరు నాకు ఆహారం పెట్టేది ఎప్పుడయ్యా అంటే ఇదిగో ఏమి లేని వారికి పెట్టడమే నాకు పెట్టినట్లు అని చెప్పబడిన వాక్య సందేశ ప్రకారం నిరాశయులకు పెట్టడం నాకు పెట్టినట్లు అని చెప్పబడిన వాక్య ప్రకారంనిరాశయులకు పెట్టడం సంతోషముగా ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ప్రవీణ్, పాస్టర్ చిట్టి బాబు, పాస్టర్ జయపాల్ మొదలగువారు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి పని కల్పించాలి

## రైతు పొలాల్లో ఫారం పాండ్లు పనులు చేపట్టాలి - పిడి .ఆదిశేషారెడ్డి

**కమలాపురం, మేజర్‌న్యూస్ :** పని కావాలని కోరిన ప్రతి ఒక్కరికి పని కల్పిం చాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పిడి .ఆది శేషారెడ్డి తెలిపారు బుధవారం మండల పరిధిలోని గోపులాపురం సమీ పంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరుగుచున్న ఫారం పాండు పనిని చదిపిరాళ్ల గ్రామానికి చెందిన కె.రవీంద్ర రెడ్డి సాయిప్రసాద్ రావు మరియు గోపులాపురం రైతు అరుణ కుమారి పొలములో చేస్తున్న ఫారం పాండు పనిని ఆయన పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు తమ పొలములో ఫారం పాండు పనులు చేసుకోవడం వల్ల వర్షపు నీటిని భూమిలోకి రీఛార్జ్ చేయవచ్చునారు, అలాగే అత్యవసర సమయంలో ఆ నీటిని ఉపయోగించుకోవచ్చు అని తెలిపారు, రైతులందరికి ఫారం పాండ్ ప్రయోజనాలు తెలియజేసి ఎక్కువమందికి ఈ పని చెపట్టాలని ఆదేశించారు, అలాగే ఉపాధి హామీ పథకం కింద రైతులు నాటుకున్న చీని మొక్కలను పరిశీలించారు, పారం పండు నిర్మాణం కోసం పెద్దగా భూమి అవసరం లేదన్నారు ఒక మూలన భూమిలలో నిర్మించుకో వచ్చునని ఆయన తెలిపారు గోపులాపురం వెళ్లే దారిలో కూలీలు చేస్తున్న కాలువ పనిని చూసి కూలీల వేసిన మస్టర్లను ఆయన పరిశీ



లించారు ఎక్కువమంది కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని అధికా రులు ఆదేశించారు అదేవిధంగా ఉపాధి కూలీలు కూడా తమకు ఇచ్చి న కొలతలపకారము పనులు చేస్తే తగిన కూలి పడుతుందని మీరు తక్కువ పని చేస్తే తక్కువ కూలి ఎక్కువ పని చేస్తే ఎక్కువ కూలి పడు తుందని ఇదంతా మీ చేతుల్లోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డీవో జ్యోతి, ఏపీవో పార్థసారథి, ఈసీ ఉపేంద్ర రెడ్డి, పీఏలు, మేరీ, ఆదినారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్, రాజేష్,జగదీశ్వరి పాల్గొన్నారు.

# అనాధలకు సేవలు చేయడం అదృష్టం

## రాణా ప్రతాప్ రెడ్డి వర్ధంతి సందర్భంగా అనాధలకు భోజనాలు బట్టలు పంపిణీ



పులివెందుల మేజర్ న్యూస్ సమాజంలో ప్రతి ఒక్కరు ఏదో ఒక రూపంలో సేవలు అందించడం ఒక అదృష్టంగా భావిం చాలని, అన్నా రెడ్డి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం అన్నా రెడ్డి రాణా ప్రతాప్ రెడ్డి ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి సతీమణి అన్నా రెడ్డి వసుంధర కుమార్తెలు చరిత తేజస్విత మనవళ్లు మనవరాలు అన్నా రెడ్డి సుధాకర్ రెడ్డి లు కలిసి ప్రతాప్ రెడ్డి ఎనిమిదవ వర్ధంతి పురస్కరించుకొని పులివెందులలోని అందుల ఆశ్రమంలో మరియు పార్నపల్లి రోడ్డు రోడ్డు సమీపాన ఉన్న లీలావతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు మధ్యాహ్న భోజనాలు బట్టలు వారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అన్నా రెడ్డి సుధాకర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఇంటిలో చావు పుట్టుకలు సహజమని, చనిపోయిన వారు భగవంతునితో సమానమని చనిపోయిన వారి పేరిట అనాధలకు అభాగ్యులకు చేతనయినంత సేవలు అందించడం భగవంతుడు కల్పించిన ఒక వరంగా భావించి, వృద్ధులకు కడుపునిండా భోజనాలు అందించ చడం చాలా సంతోషాన్ని కలిగించి, చనిపోయిన వారి ఆత్మ శాంతి కూడా కలుగుతుందని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో అన్నా రెడ్డి కుటుంబ సభ్యులు విశ్రాంత తాసిల్దార్ సివి ప్రభాకర్ రెడ్డి ఆశ్రమ వాసులు తదితరులు పాల్గొన్నారు

# పగడ్బందీగా పది పరీక్షలు

**చెన్నూరు మేజర్‌న్యూస్:** మండలంలోని రెండు పరీక్ష కంద్రాల్లో జరుగుతున్న పది తరగతి పరీక్షలు ఎటువంటి ఇబ్బంది లేకుండా పకడ్బందీగా జరిగాయి.మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల,బాలికల ఉన్నత పాఠశాల రెండు పరీక్ష కేంద్రాలలో పది పరీక్షలు రాసే విద్యార్థులు మొత్తం 312 మంది విద్యార్థులు ఉండగా 311 మంది హిందీ పరీక్షకు హాజరయినట్లు ఎంఈఓ-2 సునీత తెలిపారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులకు త్రాగునీటి,వైద్య సదుపాయాలతో పాటు అన్ని సౌకర్యాలను అధికారులు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.పరీక్ష కేంద్రాలను ఎంఈఓ సునీతతో పాటు తహసీల్దార్ సరస్వతి పర్యవేక్షించారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ పురుషోత్తం రాజు తన సిబ్బందితో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# గండి క్షేత్రం చైర్మన్ పదవి చక్రాయపేట మండల వాసులకే దక్కాలి

## నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లిన మండల నాయకులు





చక్రాయపేట మేజర్ న్యూస్ :రాయలసీమలో పేరు ప్రఖ్యాతి చెందిన గండి క్షేత్రం చైర్మన్ పదవి చక్రాయపేట మండల వాసులకే దక్కాలి అని అధికార పార్టీ నాయకులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువచ్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది. గండి క్షేత్రం చక్రాయపేట మండలం మారెళ్ళ మడక గ్రామంలో ఉంది కనుక చక్రాయపేట మండల వాసులకే దక్కాలని అధికార పార్టీ నాయకులు నారా లోకేష్ కు నివేదిక అందించినట్లు తెలిసింది. కానీ ఇప్పటికే అధికార పార్టీ నాయకులు వీరన్నగట్టుపల్లె వాసులైన మాజీ చైర్మన్ వెంకటస్వామి కి మాట ఇచ్చినట్టు తెలిసింది. కానీ ప్రస్తుత చైర్మన్ కావలి కృష్ణ తేజ పదవీకాలం రెండు సంవత్సరాలు పూర్తి అయ్యేవరకు రాజీనామా చేయనని అంటున్నారు. రాజీనామా చేయకపోవడంతో నూతన చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టలేదు. ఈ నేపథ్యంలో కొందరు అధికార పార్టీ నాయకులు గండి క్షేత్రం చైర్మన్ పదవి చక్రాయపేట మండలంలోని సామాజిక వర్గ ఏ కులానికి ఇచ్చిన మాకుఇష్టమేఅనిచక్రాయపేటమండలంలోనిఅధికారపార్టీనాయకులుచెబుతున్నట్లు తెలిసింది. గండి క్షేత్రం చక్రాయపేట మండలంలో ఉన్నప్పటికీ ప్రతిసారి గండి క్షేత్రం చైర్మన్ పదవి వేంపల్లి మండల వాసులకు దక్కుతున్నది .అయితే ఈసారి చక్రాయపేట మండలం వాసులకే చైర్మన్ పదవి ఇవ్వాలని పట్టు పడుతున్నట్లు తెలిసింది. గండి క్షేత్రం చైర్మన్ పదవి చక్రాయపేట మండల వాసులకు దక్కుతుందా లేదా వీరన్న గట్టుపల్లి వాసులకు దగ్గుతుందా వేచి చూడాల్సి ఉంది.

## సీఎం చంద్రబాబు నాయుడుని కలిసిన కేంద్ర తపాలా ఉద్యోగుల జనరల్ సెక్రటరీ వాసిరెడ్డి శివాజీ



జమ్మలమడుగు మేజర్ న్యూస్: కేంద్ర తపాలా ఉద్యోగులు జాతీయ సెక్రెటరీ ఎఫ్ఎన్ పిఓ వాసిరెడ్డి శివాజీ బుధవారం నాడు ఆంధ్రప్రదేశ్ చీఫ్ మినిస్టర్ చంద్రబాబు నాయుడునీ ఢిల్లీ జనపద్ నందు కలిసి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ తపాల ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి అందించేటువంటి ప్రభుత్వ సంఘ సేవ పథకాలను వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా తపాలా శాఖ డాక్ భవన్ నందు తపాలా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం డైరెక్టర్ జనరల్ ను కలిసి వివిధ రకాల సమస్యల పరిష్కార సాధనకు కృషి చేయడం జరిగిందని పత్రికాముఖంగా తెలియజేశారు. పెండింగ్లో ఉన్నటువంటి జిడిఎస్, ఓడిపి సిబ్బందుల జీతాలు వెంటనే విడుదల చేయడానికి కృషి చేశారు. పోస్ట్ మాన్ ట్రాన్స్ఫర్ల సమస్యలపై, లీవ్ సమస్యలపై,రూల్ 38 వివిధ రకాల సమస్యలను వెంటనే పరిష్కరించేలా కృషి చేస్తానని ఎఫ్ఎన్ పిఓ జాతీయ సెక్రెటరీ వాసిరెడ్డి శివాజీ పత్రిక ముఖంగా తెలియజేశారు. కార్యక్రమంలో తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

# వేంపల్లి ఆర్.టి.సి. బస్టాండ్‌ను వెంటనే ప్రారంభించండి



వేంపల్లి మేజర్న్యూస్ :ఆర్టిసి బస్టాండును వెంటనే ప్రారంభించాలని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేంపల్లి ఆర్.టి.సి బస్టాండు ను ప్రారంభించాలి అని డిమాండ్ చేస్తూ బుధవారం వేంపల్లి బస్టాండు వద్ద కాంగ్రెస్ నాయకులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ వేంపల్లి మేజర్ గ్రామ పంచాయతీలో దాదాపు 40 వేల జనాభా వుంటుందని, ఇది వేంపల్లి,చక్రాయ పేట,వేముల, వీరపనాయనపల్లి, పెండ్లిమర్రి మండలాల కూడలి కేంద్రం అని అన్నారు. నిత్యము ప్రయాణీకులతో కిట కిటలాడుతుందన్నారు. గతంలో ఉన్న పాత బస్టాండు ను ప్రభుత్వం కూల్చి వేసి ధాని స్థానంలో 2కోట్ల 30 లక్షల రూపాయలతో కొత్త బస్టాండ్ ను నిర్మించింది అన్నారు. బస్టాండు నిర్మాణం పూర్తి అయి కూడా 5 నెలలు అయింది. కానీ ఇంత వరకు ప్రారంభానికి నోచుకోలేదు. ప్రయాణికులు ముఖ్యంగా మహిళలూ, వృద్దులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇలాగే ఉంటే కొద్ది రోజులకు బస్టాండ్ శిథిలావస్థకు చేరుకుంటుంది. కాబట్టి ఇంక ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే వేంపల్లి నూతన ఆర్టీసీ బస్టాండ్ ను ప్రారంభించాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గం సమన్వయకర్త మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి,జిల్లా మాజీ ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ, పులివెందుల మండల శాఖ అధ్యక్షుడు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి, చక్రయపేట మండల శాఖ అధ్యక్షుడు మూలం రెడ్డి రామాంజనేయులు రెడ్డి, వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెన్నకేశవ, అమర్ నాథ్ రెడ్డి, రవి, ఉత్తన్న,చందు,సాయి,వినయ్,రాజు,బద్రి,రమణ తదితరులు., పెద్ద సంఖ్యలో ప్రయాణీకులు పాలుగొన్నారు.

## సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన కమిషనర్



బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ వాకమల్ల నరసింహారెడ్డి బద్వేల్ పట్టణంలో బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మర కొట్టాలు మరియు భావ నారాయణనగర్ సచివాలయాలను ఆకస్మిక తనఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది అందరూ ప్రభుత్వం సూచించిన సర్వేలను సకాలంలో పూర్తి చేసి నివేదిక ప్రభుత్వానికి అందించాలని తెలిపారు నూతనంగా అదనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము గృహ నిర్మాణ లబ్ధిదారులకు 50 వేల రూపాయలు అందించే సహాయం కోసం లబ్ధిదారుల వద్ద నుండి అంగీకార పత్రాలను సర్వేలో పూర్తి చేయాలని తెలిపారు సర్వేలో ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం అందించే అన్ని పథకాలను వివరించి సరే పూర్తి చేయాలని తెలిపారు సచివాలయ సిబ్బంది ప్రజల అర్జీలను సకాలంలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు అలాగే కార్యాలయాలకు నిర్దేశించిన సమయంలో హాజరుకావాలని సూచించారు ఎప్పటికప్పుడు పూర్తి నివేదికను ప్రభుత్వానికి అంద చేయాలని తెలిపారు



## అంగన్వాడి కేంద్రాలకు ఒంటి పూట బడి

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ఏపీపీలో ఎండల తీవ్రత నేపథ్యంలో అంగన్వాడి కేంద్రాలకు వంటిపూట బడి అమల్లోకి తీసుకువచ్చారు ఉదయం 8 గంటల నుంచి 12:00 వరకు పిల్లలకు ప్రీస్కూల్ నిర్వహించాలని మంత్రి సంధ్యారాణి ఆదేశించారు పిల్లలకు మధ్యాహ్నం భోజనం సదుపాయం కల్పించినట్లు పేర్కొన్నారు

## ఎమ్మార్వో దృష్టికి ప్రజా సమస్యలు

పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల మండలం రెవిన్యూ అధికారి నజీర్ అహ్మద్ ను కాంగ్రెస్ పార్టీ పులివెందుల ఇంచార్జ్ మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి మండల అధ్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పులివెందులలోని ప్రజా సమస్యలను ఎమ్మార్వో దృష్టికి తీసుకువెళ్లారు. ప్రజా సమస్యలను వచ్చిన వెంటనే పరిష్కరించాలని ఆయనను కోరారు. తమ వద్దకు వచ్చిన పలు సమస్యలను గురించి ఎమ్మార్వో కు వివరించారు. అనంతరం ఎమ్మార్వో ను శాలువా కప్పి సత్కరించారు సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పులివెందుల మండలంలో ప్రజా సమస్యలు, రెవిన్యూ సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కారం కోసం ఎమ్మార్వో ను కలవడం జరిగిం దన్నారు. ఎమ్మార్వో స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా ఆర్టీసీ బస్సు సర్వీసులు..!

## ఆర్టీసీ డిఎం నిరంజన్

బద్వేల్ మేజర్ న్యూస్ బద్వేలు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో దూర ప్రాంతంలో ఉద్యోగరీత్యా లేక స్వయం ఉపాధి కోసం వెళ్లిన ప్రజల కోసం ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా ప్రయాణీకుల సౌకర్యార్థం బద్వేలు ఆర్టీసీ డిపో వారు బెంగళూరు నుండి బద్వేలు కు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సర్వీసులు ఏర్పాటు చేసినట్లు బద్వేల్ ఆర్టిసి డిఎం నిరంజన్ దూర ప్రాంతంలో ఉన్న ప్రజలు పండుగల సందర్భంగా తమ గ్రామాలకు వచ్చేందుకు బడ్జెట్ ఆర్టీసీ డిపో వారు ఈ స్పెషల్ సర్వీసులు 28.03.2025 వ తేది శుక్రవారం రాత్రి బెంగళూర్ నుండి 22.55కు (సర్వీస్ నెంబర్. 94175,) 23.15 (సర్వీస్ నెంబర్.53164) ఏర్పాటు చేశామని బెంగళూరు నుంచి రాదలుచుకున్న ప్రయాణికులు ఈ స్పెషల్ సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రయాణికుల సౌకర్యార్థం కోసం ముందుగా రిజర్వేషన్ కొరకుఅన్ని ఏర్పాట్లు చేసామని అలాగే.రెగ్యులర్ సర్వీసెస్ 22.45 (సర్వీస్ నెంబర్ .6208), 23. 30(సర్వీస్ నెంబర్. 6238) మరియు తేది 29.3.25 శనివారం తెల్లవా రి 04.30 కు(సర్వీస్ నంబర్.6204) 05.30 కు(సర్వీస్ నెంబర్.6206) కూడా బద్వేల్ రిజర్వేషన్ కౌంటర్ నుండి రిజర్వేషన్ చేసుకొనే సౌకర్యం కల్పించబడినది. కాబట్టి బెంగళూరు నుండి బద్వేలు కు రిజర్వేషన్ కావలసిన వారు పైన తెలుపబడిన సమయంలో బద్వేల్ రిజర్వేషన్ కౌంటర్ లో రిజర్వేషన్ చేసుకో వచ్చు. త్వరపడండి. రిజర్వేషన్ కౌంటర్ నెంబర్ 8886090136 భాస్కర్ .ఫోన్ పే నెంబర్ ద్వారా ఇంటి వద్ద నుండే రిజర్వేషన్ చేసుకోవచ్చన్నారు. వాట్సప్ లో టికెట్ సంబంధించిన టికెట్ నమూనాను వాట్సాప్ ద్వారా పంపుతారు. ఈ అవకాశాన్ని బద్వేల్ మరియు పరిసర ప్రాంత ప్రజలు, పొరుమా మిల్ల ప్రజలు వినియోగించు కోగలరు. ఇట్లు డి ఎం ఆర్టీసీ,బద్వేలు డిపో ఫోన్ నెంబర్ 9959225779.లో సంప్రదించవచ్చన్నారు.

## సునీత విలియమ్స్‌కు శుభాకాంక్షలు తెలిపిన జనసేన నేత దాసరి రవిశంకర్



వేంపల్లె మేజర్ న్యూస్ : భారత సంతతికి చెందిన ప్రముఖ వ్యోమగామి సునీతా విలియమ్స్ అద్భుతమైన అంతరిక్ష యాత్రను విజయవం తంగా పూర్తి చేసి భూమి పైకి తిరిగివచ్చిన సందర్భంగా జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ ఆమెకు హృదయపూర్వక శుభాకాం క్షలు తెలిపారు.బుధవారం స్థానిక కార్యాల యంలో ఆయన విలేకరు లతో మాట్లాడారు గతేడాది జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టారలైనర్ 'లో సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌కు వెళ్లారని అయితే 8 రోజుల్లో పూర్తవాల్సిన ఈ అంతరిక్ష ప్రయాణం స్టారలైనర్ లో సాంకేతిక సమస్యల కారణంగా 9 నెలల పాటు పొడగించబడిందని చెప్పారు. అయినప్పటికీ ఆత్మస్థర్యంతో ముందుకు సాగి అంతరిక్షంలో ఎక్కువ రోజులు గడిపిన మహిళా వ్యోమగామిగా సునీతా విలియమ్స్ కొత్త రికార్డు నెలకొల్పారని, ఆమె పేరు అంతరిక్ష పరిశోధనా చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుం దని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఘన విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ, సునీతా విలియమ్స్ వంటి మహనీయులు దేశ యువతకు ముఖ్యంగా మహిళలకు ప్రేరణగా నిలుస్తారని దాసరి రవిశంకర్ అన్నారు.ఈ సమావేశంలో పార్టీ సభ్యులు నాగ మల్లికార్జున, మహబూబ్ బాషా, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## సునీత విలియమ్స్‌కు అభినందనలు తెలియ జేసిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీత విలియమ్స్‌ను చూసి యావత్ ప్రపంచం గర్వపడుతుందని పోరుమామిళ్లలోని వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి తెలిపారు. కేవలం ఎనిమిది రోజులలో పూర్తి కావాల్సిన ప్రయాణం ఒక సాంకేతిక సమస్య కారణంగా తొమ్మిది నెలలు అంతరిక్షంలో వ్యోమ గాములు సునీత విలియమ్స్ మరియు బుచ్ విల్మోర్ ఉండ వలసి వచ్చిందన్నారు. అద్భుతమైన అంతరిక్ష పరిశోధన యాత్రను విజయ వంతం ముగిం చుకొని భూమి మీదకు సురక్షితంగా చేరు కున్న సునీత విలియమ్స్‌కు ఆయన అభినం దనలు తెలిపారు. అంతరిక్షంలో ఎక్కువ రోజులు గడిపిన మహిళ వ్యోమగామి గా ఆమె రికార్డు సాధించా రన్నారు. సునీత విలి యమ్స్ పేరు అంతరిక్ష పరిశోధన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు.

## గురుప్రసాద్‌పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యమేమిటి



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ జమ్మలమడుగు ఏఎస్‌డబ్ల్యూ ఓ గురు ప్రసాద్ పై ఉన్న అధికారులు చర్యలు తీసుకోవడంలో ఆంతర్యం ఏమిటి అని జిల్లా అధ్యక్షులు పసుపులేటి సాయి దత్త ప్రకటనలో తెలిపారు. సందర్భంగా సాయి దత్త మాట్లాడుతూ నిధులు పట్ల నిర్లక్ష్యంగా వహించి హాస్టల్ లో పర్యవేక్షణ చేయకుండా నిర్లక్ష్యంగా వహిస్తున్న జమ్మలమడుగు గురు ప్రసాద్ పై వివిధ రూపాలలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా ఆయనపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించడం వలన ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అధికారులకు హాస్టల్లో పర్యవేక్షణ తప్పుడు నివేదిక పిలిచి అధికారులు మోసం చేస్తా ఉన్న ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న అధికారులు దారుణం అన్నారు. వైస్సార్సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఆందోళన బాట పడతామని హెచ్చరించారు.

## ఆదరణ పథకాన్ని సద్వినియోగించుకోండి

### ఎంపీడీవో ముకుంద రెడ్డి



ముద్దనూరు మేజర్ న్యూస్: బీసీలను అభివృద్ధి పరచే ఆదరణ పథకాన్ని సద్వినియోగించుకోవాలని ముద్దనూరు ఎంపీ డీవో ముకుంద రెడ్డి తెలిపారు. ముద్ద నూరు మండల ప్రజా పరిషత్ సభా భవనంలో ఆద రణ పథకం3 పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి బిసి వర్గానికి చెందిన మహిళలు, పురుషులు పెద్ద ఎత్తున ఈ కార్య క్రమానికి హాజరవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్తు అభివృద్ధి అధి కారి ముకుంద రెడ్డి మాట్లాడుతూ బీసీ వర్గా నికి చెందిన చేతి వృత్తుల కుటుంబాల అభ్యు న్నతికి ఆయా వృత్తులకు సంబంధించి, ప్రభు త్వం పని ముట్లను అందజేస్తోందని, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఈఓ పిఆర్డి వీరభద్రుడు, పరిపాలనాధికారి పరి పూర్ణ అరుంధతి, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల వల్ల భవిష్యత్తు అంధకారం

### యువతపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలి



చింతకొమ్మదిన్నె – మేజర్ న్యూస్ యువత మత్తుకు అలవాటు పడి భవిష్యత్తును విచ్ఛిన్నం చేసుకోవద్దని, మంచి మార్గంలో నడిచి ప్రతి ఒక్కరూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఫ్యాక్షన్ జోన్ ఇన్స్పెక్టర్ రమణా రెడ్డి సూచించారు. జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సి కె దిన్నె పి.ఎస్ పరిధిలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళా శాలలో మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాక్షన్ జోన్ ఇన్స్పెక్టర్ రమణా రెడ్డి మాట్లాడుతూ సమాజంలో యువత మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, చింత కొమ్మ దిన్నె పిఎస్ సిఐ శంకర్ నాయక్ మాట్లాడుతూ పలువురు మత్తు పదార్థాలకు అలవాటు పడి, డబ్బుల కోసం నేరాలు హత్యలకు సైతం పాల్పడుతూ, మంచి భవిష్యత్తును కోల్పోతు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశం అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా యువత కీలకమని, ఎవరూ మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదన్నారు.ˊంజాయి ఎక్కడెక్కడ ఉందో వాటి మూలాలకు వెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు. సమాజాన్ని కాపాడాల్సిన యువత బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సూచించారు. ప్రాణాంతకమైన మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు 'నో' చెప్పి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకొని తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేస్తూ ఉన్నతంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో కాలేజి ప్రిన్సిపాల్ డా. ఎ. సుధా కర్ రెడ్డి, హెచ్.ఓ.డి కె.ఎన్ శశికుమార్, అధ్యాపకులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని కరపత్రం ప్రచారం : డివైఎఫ్ఐ



జమ్మలమడుగు మేజర్ న్యూస్: మార్చి 23న భగత్ సింగ్ వర్ధంతి పురస్కరించుకొని ఈనెల 21న శుక్రవారం నాడు ప్రభుత్వ ఆసుపత్రి నందు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు.మంగళవారం నాడు రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాలను పట్టణంలో కాలేజీలు నందు కరపత్ర ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారిని గురించి దేశ స్వాతంత్రం కోసం 23 సంవత్సరాల చిన్న వయసులో దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప యోధుడు షహీద్ భగత్సింగ్ అని అన్నారు. ఆయన స్ఫూర్తితో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని రక్తదాన శిబిరానికి విద్యార్థులు యువకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత తరుణంలో రక్త కొరతతో దేశంలో సరైన సమయానికి రక్తమందుక ఎంతోమంది ప్రాణాపాయ స్థితిలో ఉంటున్నారు అటువంటి వారికి రక్తదానం చేయడం ద్వారా మరొకరికి ప్రాణదాతలుగా నిలిచే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్ జగన్ రాఘవేంద్ర సురేంద్ర చారిటబుల్ ట్రస్ట్ సీఈవో సురేంద్ర పాల్గొన్నారు.

## గోశాలలకు నిలిచిపోయిన బిల్లులు త్వరలో చెల్లింపు.!

### ఎమ్మెల్యే కృష్ణ చైతన్ రెడ్డి ఆదేశాలతో అధికారులలో స్పందన



పెండ్లిమర్రి మేజర్ న్యూస్ గత తెలుగుదేశం ప్రభుత్వంలో మంజూరై బిల్లులు రాక నిలిచిపోయిన మినీ గోశాలలకు త్వరలో బిల్లులు చెల్లింపు జరుగుతుందని, గత వైయస్సార్ ప్రభుత్వంలో ఒక రూపాయి కూడా మినీ గోశాలలకు మంజూరు చేయక బిల్లులు చెల్లింపు చేయక పెండింగ్లో ఉన్నటువంటి మినీ గోశాలలకు కూడా మార్చి చివరి నాటికి బిల్లులు, రైతు వాటా విడుదల చేయుటకు శాసనసభ్యులు పుత్తకృష్ణ చైతన్యరెడ్డి ఆదేశాలతో అతి త్వరలో బిల్లులు చెల్లించేం దుకు అధికారులు ముందుకు రావడం హర్షనీయమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంగటి గంగిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

## శంకుస్థాపనలు కాదు..... ఉక్కు పరిశ్రమ నిర్మించాలి : సిపిఎం

జమ్మలమడుగు మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం కడప ఉక్కుకు ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో నిధులు కేటాయించక పోవడం చాల దారుణం అని తెలిపారు.ఈ సందర్భంగా బుదవారం నాడు కడప జిల్లా కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహిం చారు. అనం తరం వారు స్థానిక ఎన్జీవో కార్యాలయంలో మాట్లాడుతూ మొన్న జరిగిన కేంద్ర పార్లమెంటు బడ్జెట్ సమావేశాలలో కడప ఉక్కు కు తీవ్ర అన్యాయం జరిగింది.అలాగే రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో కూడా కడప ఉక్కుకు నిధులు కేటాయించక పోవడం అన్యాయం అన్నారు.కేంద్రం పై రాష్ట్ర ప్రభుత్వం నిలదీయకుండా కేంద్ర బడ్జెట్ కు మద్దతు ఇవ్వడం జరిగింది.కానీ ఎన్నికల హామీలలో కూటమి ప్రభుత్వం కడప ఉక్కు పైన అధికారంలోకి వస్తె రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించి కడప ఉక్కును పూర్తి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంత వరకు ఒక్క ఇటుక పేర్చలేదు అన్నారు.ఇప్పటికే జిల్లా ప్రజానీకం కడపఉక్కు నిర్మాణం పనులు ఎప్పుడు ప్రారంభం అవుతుందా అని ఎదురు చూస్తున్నారు.ఒకవైపు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక వలసలు పోతున్నారు అన్నారు. ఇక్కడ ఉక్కు పరిశ్రమ వస్తె ప్రత్యక్షంగా, పరోక్షంగా వేల మందికి ఉద్యోగ



అవకాశాలు లభిస్తాయని అన్నారు.వెనుకబడిన రాయలసీమకు ఒకింత ఉపశమనం కడప ఉక్కు పరిశ్రమ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో కూడా బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం చాలా తీవ్రమైన అన్యాయం అని తెలిపారు.కడప ఉక్కు పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం సొంత అధిక నిధులు కేటాయించి పరిశ్రమ నిర్మాణ ప్రారంభానికి చర్యలు చేపట్టాలని లేకుంటే కడప ఉక్కు కోసం ఆందోళన బాట తప్పదని అన్నారు. సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి జి.ఏసుదాసు, పట్టణ కమిటీ సభ్యులు దాసరి.విజయ్,ఏ.వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పొడుస్తున్న విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

**యస్సి, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు మేకల ఆంజనేయులు డిమాండ్**



జమ్మలమడుగు మేజర్ న్యూస్:ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అర్హులైన యస్సి,ఎస్టీ,బిసి మరియు చేనేతలకు రాయితీ విద్యుత్ అమలుచేయాలని ఏపి ట్రాన్సకో ఏడిఈ శ్రీ రాజ గోపాల్ కు వినతిపత్రం అందచేశారు.అనంతరం యస్సి,ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ యన్.డి.ఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ అయిన చేనేత కార్మికులకు మరమగ్గాలు ఉన్న వారికి 500 యూనిట్లు, చేనేత మగ్గాలు ఉన్న వారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని కేబినెట్ మీటింగులో అమోదించడం మంచి శుభపరిణామమని అయితే దేవుడు వరమిచ్చిన పూజారి అడ్డుపడ్డట్లు కొంతమంది విద్యుత్ అధికారుల అవగాహనా లోపం వలన అర్హులైన నిరుపేద యస్సి,ఎస్టీ కులాల వారికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు పేదల పక్షపాతి అయిన కూటమి ప్రభుత్వ ఆశయానికి తూట్లు పొడుస్తున్న విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యం.ఆర్.పి.యస్ నాయకులు కారపాకుల రాజ శేఖర్, మేకల ఓబన్న, చెవిటీ బాలస్వామి,దాయది రవి, చౌడం సుబ్బారాయుడు పాల్గొన్నారు

# పౌరాణిక నాటకాలలో రాణిస్తున్న మెకానిక్

## ఆదరణ లేక కనుమరుగవుతోన్న నాటకాలు





యర్రగుంట్ల మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్లో పౌరాణిక నాటకాలు చాలా ప్రాచీనమైనవి. ఇవి ముఖ్యంగా దేవదూతల గాధలు, మహాభారతం, రామాయణం, వేదాల నుండి స్ఫూర్తి పొంది రూపొందించబడతాయి. ప్రజలలో ఆధ్యాత్మికత, ధర్మ, నీతి, సాంస్కృతిక విలువలను పంచడం కోసం ఈ నాటకాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. ప్రొద్దుటూరు పట్టణంలోని ఈశ్వర్ రెడ్డి నగర్ కు చెందిన గజ్జల కృష్ణయ్య వృత్తిరీత్యా బైక్ మెకానిక్ నాటకాలపై ఆసక్తితో ఈశ్వర్ రెడ్డి నగర్ లోని శ్రీ భారతి నాటక కళామండలి నందు శిక్షణ పొంది నాటకాలను ప్రారంభించారు. యర్రగుంట్ల మండలం ఇల్లూరు గ్రామంలోని పెద్ద పుల్లయ్య మొదటి సంతానం అయిన ఈయన ఏడో తరగతి వరకు విద్యాభ్యాసాన్ని అమ్మమ్మ ఊరు అయిన తాళ్ల ప్రొద్దుటూరు గ్రామంలో పూర్తి చేశారు. అనంతరం 1991 లో ఇల్లూరికి తిరిగి వచ్చి 1992లో ప్రొద్దుటూరులో బైక్?? మెకానిక్ రిపేరు నేర్చుకోవడం ప్రారంభించారు. 1995లో సొంతంగా చిన్న బంకులో బైక్ మెకానిక్ గా జీవనం ప్రారంభించారు. 2002లో ప్రొద్దుటూరులోని ఈశ్వర్ రెడ్డి నగర్ లో నివాసం ఏర్పరచుకున్న అనంతరం నాటకాల మీద ఉన్న ఆసక్తి పెంచుకొని స్థానికంగా ఉన్న శ్రీ భారతి నాటక కళామండలి నందు శిక్షణ పొంది 2003 సంవత్సరం నుండి 2014 సంవత్సరం వరకు పదుల సంఖ్యలో పౌరాణిక నాటకాలు, సామాజిక నాటకాలలో పాత్రలు పోషించారు. ఈయన రాణా ప్రతాప్ చారిత్రక నాటకంలో సూక్తసింహుడు రాణా తమ్ముడు పాత్ర, గయోపాఖ్యానము నాటకంలో భీముడి పాత్ర, సత్య హరిచంద్ర నాటకంలో ఒకటవ హరిశ్చంద్రుడు పాత్రలతో వీక్షకులను ఆకట్టుకున్నారు. ఈయన వేసిన నాటకాలలో అధికంగా ఒకటవ సత్య హరిశ్చంద్రుడు పాత్రలోనే ప్రేక్షకుల నుండి మన్నలను పొందారు. 2014 సంవత్సరం తర్వాత ప్రజలలో నాటకాలపై అదరణ తగ్గడంతోపాటు నాటకాలు నిర్వహించాలంటే ఆర్థిక భారం పెరగడంతో తగ్గుముఖం పట్టడం జరిగింది. నాటకాలు చేయాలని తపన ఉన్న ఆర్థిక భారంతో వెనకడుగు వేయాల్సి వచ్చింది. అనంతరం మా గ్రూపులోని సభ్యులు జీవనోపాధి కోసం వేరే ఉపాధిలను చూసుకోవడం. నాటకాలకు దూరం కావడం జరిగింది. ప్రస్తుతం కలల మీద ఉన్న ఆసక్తితో ఒకవైపు బైడు మెకా నిక్‌గా జీవనం కొనసాగిస్తూ మరొవైపు ఆర్కెస్ట్రా ప్రోగ్రాంలలో మ్యూజిక్ ప్యాడ్ కళాకారునిగా చేస్తున్నారు. ఈయన నాటకాలలో అనేక ప్రశంస పత్రాలు, సన్మానాలు అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్లో పౌరాణిక నాట కాల పరిస్థితి ప్రాచీన కళాభావాలను సమాజంలో నిలుపుకోవడమే కాకుండా, ప్రభుత్వ చర్యలు, ప్రోత్సాహం వల్ల ఈ నాటకాలు సమాజంలో మరింత ప్రాముఖ్యత పొందాలి. కానీ ఈ రంగానికి ప్రభుత్వం మరింత ప్రోత్సాహం ఇవ్వాలని, నాటక రంగంలో పౌరాణిక అంశాలను ఇంకా బలపరిచే చర్యలు తీసుకోవాలని కోరారు. పౌరాణిక నాటకాలు మన రాష్ట్ర చరిత్రలో ఒక వెలుగు వెలిగిన నాటకాలు అలాంటి నాటకాలకు నేడు ఆదరణ లేక అడుగంటి పోతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి పౌరాణిక నాటకాలు వివిధ కళలు ప్రదర్శించే కళాకారులను ఆదుకొని ప్రోత్సహించి జానపద, పౌరాణిక నాటకాలు నిర్వహించే వారికి ఆర్థిక సహాయ సహకారాలు అందించి అట్టి వారిని ప్రభుత్వం గుర్తించాలని కోరుతున్నారు.





## విద్యార్థులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

లింగాల మేజర్ న్యూస్ ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని టీచర్ కొండలరావు విద్యార్థులకు సూచనలు సలహాలు అందిస్తూ కామ్ బాక్స్ పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం టీచర్ కొండలరావు జన్మదిన విద్యార్థులకు కామ్ బాక్స్ బాక్స్ పెన్నులు పంపిణీ మండలం లోపత్నూతల ప్రాథమిక పాఠశాల పనిచేయుచున్న టీచర్ కే. కొండలరావు తన పుట్టినరోజు సందర్భంగా పిల్లలకు కాం బాక్స్ పెట్టలు, పెన్నులు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ఎంఈఓ 1 శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ 2 రామకృష్ణయ్య ఉపాధ్యాయుడు జయవర్ధన్ పాల్గొని అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## రెండవ రోజూ ప్రశాంతంగా పది పరీక్షలు

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ పదో తరగతి పరీక్షలు ఈరోజు కడప జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షల నిర్వహణ పకడ్బందీగా జరిగింది. జిల్లాలో 161 సెంటర్స్ లలో రెగ్యులర్ విద్యార్థులు 27,671 మందికి గాను 27,531 మంది హాజరయ్యారు. 140 మంది గైరహాజర్ అయ్యారు. ప్రైవేట్ విద్యార్థులు పదిమందికి గాను ఎనిమిది మంది హాజరయ్యారు 2 గర్హాజరయ్యారు. 13 మంది ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 87 సెంటర్స్ లను మరియు కడప నందు జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఎస్. శంషుద్దీన్ 4 సెంటర్స్ ను పరిశీలించారు మరియు జిల్లా పరిశీలకులు శ్రీ బి మధుసూదన్ రావు ఒక సెంటర్‌ను పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగాయని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎస్ శంషుద్దీన్ తెలిపారు





# చిద్విలాసాలకు చిరునామా.. " గోవా"

**పులివెందుల, మేజర్‌న్యూస్ :** భారత దేశంలో ప్రసిద్ధి చెందిన పర్యాటక కేంద్రంగా గోవాకు పేరుంది. ఈ గోవా విహారయాత్రలకు చిరునామాగా మారింది. ప్రతిఏటా లక్షలాది మంది సందర్శకులు విహారయాత్రలకు గోవా వెళ్తున్నారు. దేశంలో పర్యాటక ప్రాంతాలకు కొదవ లేదు. 20 ఏళ్ల యువత నుంచి 60 ఏళ్ల వృద్ధుల వరకూ ఉత్సాహమైన హాలిడే ట్రిప్ ను పూర్తి చేయాలంటే మొట్టమొదట గుర్తొచ్చే ప్రదేశం గోవా.. విశాలమైన సముద్ర తీరంతో పాటు వినోదం కలగలిసిన పర్యాటక ప్రదేశాల్లో ప్రముఖంగా చెప్పుకోదగ్గది 'గోవా'. ఆకర్షించే బీచ్ లు, వారసత్వ కట్టడాలు, విలువైన వన సంపద ఈ ప్రాంతాన్ని ప్రత్యేక పర్యాటక ప్రదేశంగా మార్చాయి. అరేబియా సముద్రానికి అంచున ఉండే ఈ తీర ప్రాంతాన్ని 'కొంకన్ తీరం' అని కూడా అంటారు. వాణిజ్య నగరమైన ముంబైకు 591 కిలోమీటర్ల దూరంలో, సిలికాన్ సిటీ బెంగళూరుకు 553 కిలోమీటర్ల దూరంలో గోవా రాష్ట్రం ఉంది. జనాభా పరంగా దేశంలో 4వ స్థానంలోనూ, వైశాల్యం పరంగా దేశంలో 2వ అతి చిన్న రాష్ట్రంగా గోవా నిలిచింది.

### గోవా చరిత్ర

భారతదేశంలో పశ్చిమ భారతదేశంలో కొంకణ్ అని పిలువబడే తీరప్రాంతంలో ఉంది. ఇది ఉత్తరాన మహారాష్ట్ర మరియు తూర్పు దక్షిణాన కర్ణాటక సరిహద్దులుగా ఉంది, అరేబియా సముద్రం దాని పశ్చిమ తీరాన్ని ఏర్పరుస్తుంది. ఇది ప్రాంతాల వారీగా భారతదేశపు అతిచిన్న రాష్ట్రం జనాభా ప్రకారం నాల్గవ చిన్నది. అన్ని భారత రాష్ట్రాలలో గోవాలో అత్యధిక తలసరి జిడిపి ఉంది, ఇది దేశంతో పోలిస్తే రెండున్నర రెట్లు. ఇది దాని మౌలిక సదుపాయాల కోసం "పదకొండవ ఫైనాన్స్ కమిషన్" చేత ఉత్తమంగా ఉంచబడిన రాష్ట్రంగా మరియు 12 సూచికల ఆధారంగా జాతీయ జనాభా కమిషన్ చేత భారతదేశంలో 'ఉత్తమ జీవన ప్రమాణాలకు' అగ్రస్థానంలో నిలిచింది. పనాజీ రాష్ట్ర రాజధాని, వాస్కో డా గామా దాని అతిపెద్ద నగరం. చారిత్రాత్మక నగరం మార్గో ఇప్పటికీ పోర్చుగీసుల సాంస్కృతిక ప్రభావాన్ని ప్రదర్శిస్తుంది, వీరు 16 వ శతాబ్దం ప్రారంభంలో వ్యాపారులుగా అడుగుపెట్టారు మరియు వెంటనే దానిని జయించారు. గోవా మాజీ పోర్చుగీస్ ప్రావిన్స్‌బీ పోర్చుగీస్ విదేశీ భూభాగం పోర్చుగీస్ భారతదేశం 1961 లో భారతదేశం చేజిక్కించుకునే వరకు సుమారు 450 సంవత్సరాలు ఉనికిలో ఉంది. గోవాకు గోమాంటక్ అనే పేరు కూడా ఉంది. మహాభారతం వంటి ప్రాచీన గ్రంధాల్లో గోవపురి, గోపకపురి, గోపక పట్టణం, గోవ రాష్ట్రం అనే పేర్లతో ఈ ప్రాంత ప్రస్తావన ఉంది. అయితే గోవా అని పేరు రావడం పట్ల స్పష్టమైన ఆధారాలు లేవు. గోవాను గతంలో మౌర్యులు, శాతవాహనులు, బాదామీ చాళుక్యులు, దక్కన్ నవాబులు పాలించారు. 1312లో డిల్లీ సుల్తానులు, 1370లో విజయనగర రాజు మొదటి హరిహరరాయలు, 1469లో బహమనీ సుల్తానులు ఈ ప్రాంతాన్ని కైవసం చేసుకున్నారు. ఐరోపా వర్తకుడు వాస్కోడగామా ఇక్కడికి సముద్ర మార్గాన్ని కనుగొన్న తరువాత సుగంధ ద్రవ్యాల వర్తకం కోసం పోర్చుగీసు వారి రాకపోకలు ప్రారంభమయ్యాయి. 1501లో గోవా రాజైన తిమ్మయ్య తరపున పోర్చుగీసు అడ్మిరల్ అల్ఫోంసో డి అల్బుకర్క్ బహమనీ రాజులను ఓడించాడు. అక్కడి నుంచి గోవాను తమ నౌకలకు స్థావరంగా మార్చుకుని పాలనాధికారాన్ని కూడా పొందారు. 1843లో గోవా రాజధానిని పాత గోవా నుంచి పనాజీకి మార్చారు. 1947లో బ్రిటిష్ వారి పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం లభించినా గోవాకు మాత్రం పోర్చుగీసు పాలన నుంచి విముక్తి లభించలేదు. దీంతో 1961లో భారత ప్రభుత్వం సైనిక చర్య ద్వారా ఈ ప్రాంతాన్ని హస్తగతం చేసుకుంది.

# టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిని సత్కరించిన టిడిపి నేత బాలిరెడ్డి బృందం



కలసపాడు మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి బృందం జ్యోతి పుణ్యక్షేత్ర సందర్శన నిమిత్తం విచ్చేసిన సందర్భంగా కలసపాడు మండలం తెలుగుదేశం పార్టీ మండల నాయకుడు పామూరి బాలిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం కాశినాయన మండలం ఓబులాపురం క్రాస్ రోడ్డు వద్దనుండి కాశినాయన పుణ్యక్షేత్రానికి వెళు తున్న టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డికి ఘన స్వాగతం పలుకుతూ శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు అనంతరం జ్యోతి పుణ్యక్షేత్రానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమం లో కలసపాడు కాశినాయన పోరుమామిళ్ల బి కోడూరు మండలాల టిడిపి నాయకులు కార్య కర్తలు యువత భారీగా తరలి జ్యోతి పుణ్యక్షేత్రానికి బయలుదేరారు ఈ సందర్భంగా టిడిపి నాయకులు కార్యకర్తలు ఆనంద ఉత్సవాలతో కేరింతలు కొడితే ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకు యువ నాయకుడు మంత్రి నారాలోకేష్‌కు, జిల్లా అధ్యక్షుడు శ్రీని వాసరెడ్డికి అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగు యువత యువ కులు టిడిపి నాయకులు టిడిపి కార్యకర్తలు మండల టిడిపి నాయకులు బాలిరెడ్డి, దుగ్గిరెడ్డి, ప్రహ్లాదరెడ్డి, కృష్ణారెడ్డి, కలసపాడు కాశినాయన పోరుమామిళ్ల మండలాల టిడిపి నాయకులు యువకులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్‌లో నలంద విద్యార్థుల ప్రభంజనం



పులివెందుల మేజర్ న్యూస్: జాతీయ స్థాయి లో మ్యాథ్స్ ఓలంపియాడ్లో నలంద పాఠశాల విద్యార్థులు 15 మంది బంగారు పతకాలు సాధించారని కరెస్పాండెంట్ బి. సోమేశ్వరరెడ్డి తెలిపారు. మ్యాథ్స్ ఒలంపియాడ్ పరీక్షలో పాల్గొనడం వల్ల విద్యార్థులకు గణితం పట్ల ఆసక్తిని పెంపొందించుకుంటారని ప్రిన్సిపాల్ బి. వెంకట స్వామి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సి. విజిత, హెడ్ మాస్టర్ ఇ. సర్వేశ్వర్ రెడ్డి, గణితం ఉపాధ్యాయులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

# జీవాల దొడ్డిపై కుక్కల దాడి

### కొట్టాలలో 10 పొట్టేళ్లు మృత్యువాత



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** కుటుంబ జీవనాధారంగా పొట్టేలు పోషించుకుంటున్న తోకల మోహన్ జీవాల దొడ్డిపై కుక్కలు సైరా విహారం చేశాయి ఈ సంఘటనలో 10 పొట్టేళ్లుమృత్యువాత పడ్డాయి మండల పరిధి లోని కొట్టాల గ్రామంలో బుధవారం తెల్లవారుజామున ఐదు కుక్కలు జీవాల దొడ్డి పై దాడి చేయడంతో అక్కడే ఉన్న 10 పొట్టేళ్లను ఇష్టానుసారంగా కరవడంతో మృతి చెందాయి. ఆ రైతుకుటుంబానికి లక్ష రూపాయలు పైబడి ఆస్తి నష్టం సంభవిం చింది జీవాల దొడ్డి దగ్గర్నే నిద్రిస్తున్న తోకల మోహన్‌కు జీవాల అరుపు వినిపించడంతో అక్కడికి వెళ్లి చూడగా అప్పటికే పొట్టేళ్లపై కుక్కలు దాడి చేయడం జరిగింది కర్ర తీసుకొని కుక్కలను అదిలించగా మోహన్ పై దాడికి కుక్కలు ప్రయత్నించినట్లు తెలిపారు చుట్టుపక్కల వారు లేచి కుక్కల గుంపును తరిమారు ఈ సంఘటనపై ఆ రైతు కుటుంబాన్నికడప పార్ల మెంటు టిడిపి తెలుగు రైతు కార్యనిర్వాక కార్యదర్శి ఈదుల జగన్ మోహన్ రెడ్డి పరామర్శిం చారు ప్రభుత్వపరంగా ఏదో విధంగా ఆ కుటుంబానికి సహాయం అందేలా చూస్తామన్నారు ఈ సంఘటనను స్థానిక పశు వైద్య అధికారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

# తాగునీటి కష్టాలు తీరేదెన్నడో?

### ట్యాంకర్‌తో నీరు అందించిన టీడిపి నాయకుడు షబ్బీర్





వేంపల్లి మేజర్ న్యూస్: వేంపల్లి మండలంలో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవిలో ఎండలు ముదిరేకొద్ది నీటి ఎద్దడి మరింత తీవ్రమయ్యే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే పట్టణంలో భుగర్భజలాలు అడు గంటాయి. 500 అడుగుల నుంచి 700 అడుగుల లోతువరకు బోర్లు వేసినా, నీరు పడడంలేదు. ఉన్న ఒకటిఅర చేతిపంపులు కూడా ఒట్టి పోయాయి. రాజీవ్ నగర్ కాలనీవాసులు త్రాగునీరు రాలేదని రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్ దృష్టికి తీసుకు వెళ్లడంతో ట్యాంకర్లు పెట్టి తాగునీటినీ అందించారు. ఈ ఏడాది వేసవిని అధిగమించడం కోసం అధికారులు ముందుగానే అప్రమత్తం కావాలని ప్రజలు కోరుతున్నారు. రాజీవ్ నగర్ కాలనీలో ఇకమీదట నీటి సమస్య లేకుండా చేస్తానని కాలనీ వాసులకు షబ్బీర్ హామి ఇవ్వడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. అధికారులు వేసవి కాలంలో ఎక్కడ నీటి సమస్య ఉందో తెలుసుకొని ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడలనీ కోరారు.

## విజిబుల్ పోలీసింగ్‌తో.. ప్రజల భద్రతకు భరోసా



**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్ :** విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశించారు. దీంతో పోలీసు అధికారులు జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. అనుమానితులను విచారించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బియ్యాం వీఆర్వో, డీలర్ స్వాహా

### (దయ్యాలకు రేషన్ బియ్యం)

### ఈ తంతు సంవత్సరాల నుండి జరుగుతున్న పట్టించుకోని రెవెన్యూ అధికారులు



**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని కర్ణంవారిపల్లి, షాప్ నెంబర్ 1109006 డీలర్షిప్ పరిధిలో ఉన్న చనిపోయిన వారికి ప్రతి నెల 13 లేక 15 వ తేదీన రేషన్ బియ్యం మంజూరు చేసినట్లు సమాచారం. ఈ రేషన్ షాపులలో ప్రతినెల దాదాపు మూడు, లేక నాలుగు క్వింటాల బియ్యం వీఆర్వో లాగిన్ లో డ్రా చేస్తున్నారని తహసిల్దార్ వారికి గ్రామస్తులు ఫిర్యాదు . ఈ క్రింది జాబితాలో ఉన్న వారు, మరియు చనిపోయిన వారి రేషన్ కార్డు నెంబర్లు పొందుపరచడం జరిగింది. అందుకు సంబంధించిన కూపన్లు కూడా ఉన్నాయి. ఉన్నతాధికారులు వీటిని పరిశీలించి ప్రభుత్వ సొమ్మును స్వాహా చేస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయంపై సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ ను వివరణ కోరగా, ఇవి కొన్ని సంవత్సరాల కిందట నుంచి ఇలా జరుగుతున్నాయని ఓ పత్రికలో వచ్చిన కథనాల మేరకు వెంటనే మండలంలో డీలర్లతో సమావేశం ఏర్పాటు చేసి ఆయా ప్రాంత రేషన్ కార్డులలో చనిపోయిన వారి పేర్లను వెంటనే తొలగించాలని, తప్పొప్పులు రాకుండా చూసుకోవాలని, సూచనలు ఇచ్చామని అన్నారు. చచ్చిపోయిన వారి పేర్ల మీద బియ్యం తీసుకున్నట్లు రుజువైతే ఎంతటి వారినైనా క్షమించే పరిస్థితి లేదని తక్షణమే డీలర్ షిప్ నుండి తొలగిస్తామని అన్నారు.

# ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీ

### క్షతగాత్రులను కడప రిమ్స్‌కు తరలింపు



**వల్లూరు, మేజర్‌న్యూస్:** కడప–తాడిపత్రి జాతీయ రహదారి గోటూరు గ్రామ సమీపంలో బుధవారం రాత్రి ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీ కొన్న సంఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి సంఘటన స్థలాన్ని వల్లూరు పోలీసులు పరిశీలించి బాధితులను చికిత్స నిమిత్తం కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు వల్లూరు నుంచి కడపకు బయలుదేరిన జావీద్ కడప నుంచి కమలాపురంకు వస్తున్న షాధక్ ద్విచక్ర వాహనాలు ప్రమాదవశాత్తు ఎదురెదురుగా ఢీకొన్నాయి ఈ సంఘటనలో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలు తగిలాయి..